RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 117 | మార్చి 29, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379



కొన్ని పోలీస్ స్టేషన్లలో డబ్బు ఉన్నవారికి ఒకలా.. లేని పేదవారికి ఇంకోలా న్యాయం జరుగుతుందని బాధితులు కొందరు ఆరోపిస్తున్నారు. తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. పోలీసులు ల్యాండ్ డీలింగ్స్‌లో బిజీగా ఉన్నారని, పోలీస్ స్టేషన్‌లలో సెటిల్‌మెంట్లు నడుస్తున్నాయని, సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆయన కామెంట్స్ నిజమే అనిపిస్తుంది.. ఓ ఘటనను చూస్తుంటే.. ఓ క్రైమ్ రిలేటెడ్ కంప్లయింట్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల బాధితుడు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారి ఎండార్స్ చేసినా కనీసంగా ఎంక్వయిరీ లేకుండా కేసును క్లోజ్ చేయడమేంటని అడుగుతున్నారు.


- వేద న్యూస్, ఫోకస్ టీమ్

# సూపర్ పోలీస్!

- జెట్ స్పీడ్‌లో ఎంక్వయిరీ కంప్లీట్.. కేసు క్లోజ్
- ఓ క్రైమ్ రిలేటెడ్ ఫిర్యాదులో ఖాకీల పనితీరు ఇది
- ఉన్నతాధికారి ఎండార్స్‌మెంట్.. 2 గంటల్లో విచారణ పూర్తి?
- ఫిబ్రవరి 4న ఫిర్యాదు.. మార్చి19న ఆన్‌లైన్.. 26న ఎంక్వయిరీ రిపోర్ట్ సబ్మిట్.. సాయంత్రం కేసు క్లోజ్
- ఎఫ్ఐఆర్ లేదు.. ఎంక్వయిరీ లేదు.. కేసు మాత్రం క్లోజ్.. అదెలాగో మరి?
- ఆ స్టేషన్‌లో దాదాపు ఇంతేనట.. ప్రశ్నార్థకంగా పోలీసుల పనితనం


### అసలు ఏం జరిగిందంటే

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్, విచారణ, చేయకుండా కేస్ క్లోజ్ చేశారని బాధితుడు ఆరోపించాడు. బాధితుడు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణకు బంధన్ హాస్పిటల్‌లో అన్యాయం జరిగిందని న్యాయ పోరాటం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన ఇచ్చిన ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని బంధన్ హాస్పిటల్ భవన యజమాని పదేపదే ఫోన్ చేస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నాడని, భవనానికి ఏమైనా అయితే, ఎవరిని వదిలిపెట్టనని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బాధితుడు మిల్స్ కాలనీ పోలీసులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఫిర్యాదు తీసుకోకుండా 'ఇప్పుడు బిజీగా ఉన్నాము.. మళ్లీ రండి' అని పోలీసులు తెలిపారు. సరే.. అని మళ్లీ వెళితే 'నేను ఆలోచించి చెప్తా' అని సీఐ అన్నారు. సీఐ కంప్లయింట్ తీసుకోకపోవడంతో ఫిబ్రవరి 4వ తేదీన వరంగల్ ఏసీపీని




కలిసి తమ గోడును విన్నపించుకున్నాడు. ఫిర్యాదు చెక్ చేసిన ఏసీపీ.. సీఐకి ఫోన్ చేసి ఈ ఫిర్యాదు స్వీకరించి విచారణ కొనసాగించాలని ఎండార్స్ చేసి పంపించాడు. బాధితుడు తిరిగి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐకి ఫిర్యాదు కాపీ అందజేశారు. దాంతో ఫిర్యాదు స్వీకరించిన సీఐ రెండు రోజుల్లో అతన్ని పిలిచి

మిగతా 4వ పేజీలో..







## జంపింగ్ ఎంట్రీ!

- మున్సిపల్ ఆఫీసులోకి వెళ్లాలంటే ఎగిరి గంతేయాల్సిందే..!
- కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయానికి వచ్చే వారికి అవస్థలే
- ప్రమాదకరంగా మారిన దారిని పట్టించుకునే వారేరీ?

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలోనికి మీరు ప్రవేశించాలంటే ఎగిరి గంతేయాల్సిందేనండోయ్.. అవునండీ.. మీరు చదివింది నిజమే.. సర్కిల్ ఆఫీసులోకి ఏదైనా పని నిమిత్తం వెళ్లాలంటే.. మీరు సాహసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. జంప్ చేసి వెళితేనే మీరు ఆఫీసులోకిని వెళ్లాల్సిన సిచ్యువేషన్ ఏర్పడింది. నగరంలోని పలు సమస్యలపై నిత్యం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. లోనికి వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో జంపులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం ఆ నాలా మీద సరైన ర్యాంపు ఏర్పాటు చేసి ఉంటే బాగుండు అని

మిగతా 2వ పేజీలో..

## నగరంలో శాంతి భద్రతలు అదుపులో లేవు

- బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వేద న్యూస్, హన్మకొండ :**



వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో శాంతి భద్రతలు అదుపులో లేవని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్ ఆరోపించారు. శుక్రవారం హనుమకొండ బిజెపి కార్యాలయంలో హన్మకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డితో కలసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పనితీరుపై పలు వాక్యాలు చేశారు. హన్మకొండలో ఒక ముస్లిం వర్గానికి చెందిన అమ్మాయికి జాబ్ చూపించినందుకు సాయి చరణ్ అనే యువకుడిని వరంగల్ మహా నగరం అంతా తిప్పుకుంటు కర్రలు, బెల్ట్‌తో మూకుమ్మడిగా దాడి చేసిన ఘటనలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల చెన్నైలో ఎన్ఐఏ వాళ్లు పట్టుకునే వరకు వరంగల్ నగరంలో బిర్యాని సెంటర్ నడపే వ్యక్తి ఒక మత సంస్థకు జాతీయ అధ్యక్షుడు వరంగల్ లో ఉన్నాడని తెలుసుకోలేని దుస్థితిలో పోలీసు వ్యవస్థ ఉందన్నారు. ఎన్ఐఏ వాళ్ళు పట్టుకున్న వ్యక్తిని స్థానిక పోలీసులు వదిలిపెట్టారన్నారు. ఆ వ్యక్తి కూడా తమ సంస్థ నిషేధిత జాబితా లేదు కాబట్టి నన్ను వదిలిపెట్టారని ప్రకటించాడు. అంతే తప్ప తన కార్యకలాపాలను ఆపుతానని కానీ తన కార్యకలాపాలు ఈ దేశాన్ని ప్రజలకు ఆటంకంగా ఉన్నాయని కానీ చెప్పలేదని అన్నారు. హిందూ స్కూల్‌లో బాలికలను టార్గెట్ చేస్తూ పెద్ద డ్రగ్స్ సెక్స్ రాకెట్ ముఠా తయారయ్యిందని అది పూర్తిగా ముస్లిం యువకులు నడిపిస్తున్న సంస్థ అని ఆరోపించారు. పోలీసులు కావాలని వక్రీకరించి మరో ఇద్దరు మహిళలను పెట్టి ఆ కేసును నీరుగారిచే ప్రయత్నం చేశారన్నారు.

అలాంటి ముఠాపై మామూలు కేసులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులపై మండిపడ్డారు. స్థానిక మంత్రి అండదండలతోనే వరంగల్ నగరంలో ఒక వర్గం వారు రెచ్చిపోతున్నారని తెలిపారు. పోలీసు వ్యవస్థ తప్పు చేసినవారు ఏ వర్గానికి చెందిన సరే వారైనా చట్టపరిధిలో కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, పరకాల బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళ్తాం..

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**



వరంగల్ కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు అంశంలో తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళతామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు పేర్కొన్నారు. తూర్పు జర్నలిస్టు నేతలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులతో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సమావేశమయ్యారు. వరంగల్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడినందున తమకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం తప్పని సరైందని.. వరంగల్ తూర్పు జర్నలిస్టులు తమ అభిప్రాయాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులకు తెలియజేశారు. వరంగల్‌లో క్లబ్ ఏర్పాటుకు సహకరించాలని, ఫర్నిచర్‌తో సహా కొంత ఆర్థిక సహాయం కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలతో చర్చించి ముందుకెళతామని ఈ సందర్భంగా వారికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, వరంగల్ తూర్పు జర్నలిస్టు నేతలు బుదారపు శ్రీనివాస్, సంగోజు రవి, జక్కుల విజయ్ కుమార్, కోరుకొప్పుల నరేందర్, దుర్గాప్రసాద్, తౌటి కామేశ్వర్, విజయ్ రాజ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ హాస్టల్‌ను హనుమకొండ సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా? లేదా? అని, హాస్టల్లో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయో? లేవో? అని, విద్యార్థులకు సంబంధించిన ఇంకా అనేక రకాల సౌకర్యాల గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి హాస్టల్‌ను డిడి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న భోజనశాలను సందర్శించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా? లేదా? అని సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచిగల పౌష్టికాహారాన్ని అందించాలని, అలాగే భోజనశాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెరుగైన ప్రమాణాలను పాటించాలని హాస్టల్ వార్డెన్‌కు, సిబ్బందికి సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులను పరీక్షలు రాస్తున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. మిగతా పరీక్షలు కూడా బాగా చదివి బాగా రాయాలని సూచించారు. ఆ తదుపరి విద్యార్థులతో కలిసి డిడి భోజనం చేశారు. హాస్టల్లో కల్పిస్తున్న సౌకర్యాల పట్ల, పౌష్టికాహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఇదే విధంగా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఈ సందర్భంగా విద్యార్థులకు, హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాజన్న, ట్యూటర్ రాజు, హాస్టల్ సిబ్బంది భద్రయ్య, రమ, విద్యార్థులు ఉన్నారు.

# నాగబాబు పదవికి బ్రేక్

విజయవాడ : జనసేన నేత నాగబాబు మంత్రిపదవికి బ్రేకులు పడినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కొద్దికాలం క్రితం పార్టీ పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. ఉగాది రోజున ఆయన మంత్రివర్గంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్న వార్తలు కూడా వచ్చాయి. కానీ అలాంటి వాతావరణం కనిపించకపోవడం ఇప్పుడు పార్టీలోనూ, జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది. ఉగాదికి ఇంకా వారం రోజులు కూడా సమయం లేదు. దీనికి సంబందించిన అప్ డేట్ ఇంత వరకూ రాకపోవడంతో కొంత జనసైనికుల్లో ఆందోళన నెలకొంది. దీనిపై అధికారిక పర్యటన ఇటీవల కాలంలో కూడా రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. నాగబాబును తొలుత రాజ్యసభకు ఎంపిక చేయాలని భావించినా ఆ ఆలోచనను మానుకుని మంత్రివర్గంలోకి తీసుకుందామని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. తన సోదరుడు పార్టీకోసం పడిన కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలన్నది ఆయన నిర్ణయం. ఇందులో కుటుంబం, వారసత్వం, కులం వంటివి లేవని, కేవలం పనిచేసిన వారందరికీ వరసగా ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ వస్తున్నారు. కానీ పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ వేడుకల తర్వాత కొంత మారినట్లు కనిపిస్తుంది. ఇద్దరం మంత్రివర్గంలో ఉండే కంటే నాగబాబుకు పార్టీ బాధ్యతలను అప్పగించి జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు.. తనకు తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో పార్టీపై ఫోకస్ పెట్టాలంటే నాగబాబు మంత్రిపదవి లో కంటే పార్టీలో కీలకంగా ఉంటేనే మంచిదన్న భావనలో పవన్ కల్యాణ్ ఉన్నారని చెబుతున్నారు. అందుకే నాగబాబుకు ఈ విషయం చెప్పినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. జిల్లాలు తిరుగుతూ పార్టీని బలోపేతం చేయాలని నాగబాబుకు పవన్ కల్యాణ్ సూచించినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లో ఒకటే ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అందులోనూ నాగబాబు చేరిపోతే ఇక పార్టీని పట్టించుకునే వారు లేరు. నాదెండ్ల కూడా కేబినెట్ లో ఉండటం కూడా ఇందుకు కారణం. మరొకవైపు ఉగాది రోజున చంద్రబాబు ప్రతిష్టాత్మకైన పీ4 పథకం ప్రారంభించేందుకు అట్టహాసంగా పనులు మొదలు పెట్టడంతో ఇక నాగబాబుకు అమాత్య పదవి లేనట్లేనన్న కామెంట్స్ మాత్రం ఎక్కువగా వినిపిస్తున్నాయి.

**జనసైనికుల్లో నిరాశలు...**

కూటమి ప్రభుత్వ హయాంలో జనసైనికులు అవమానాలు ఎదుర్కొంటున్నారా..? పార్టీకోసం పనిచేస్తున్న నిఖార్సయిన కార్యకర్తల్ని జనసేన పట్టించుకోవడంలేదా..? అధినేత సైలెంట్ గా ఉండటాన్ని జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారా..? ప్రస్తుతం సోషల్ మీడియాలో జనసైనికుల ట్వీట్లు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తోంది. తాజాగా సాయిబాబా అనే జనసైనికుడి ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన ఓ లేఖ వైరల్ గా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ని ఉద్దేశించి సాయిబాబా లేఖ రాశారు. తనలాగే పార్టీలో చాలామంది కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని సాయిబాబా వివరించారు. మరి ట్విట్టర్లో జనసైనికుడి ఆవేదన జనసేనాని వరకు చేరుతుందో లేదో చూడాలి.అన్న ఎంతో బాధ తో జనసేన పార్టీ పట్ల ప్రేమ తో నా చివరి ప్రయత్నం గా నేను చెప్పాలి అనుకున్నది ఈ లెటర్ లో రాసాను అది మీరు చదివి తగు చెర్యలు చెపడతారు అని ఆశిస్తున్నాను.

బరువెక్కిన గుండెలతో పార్టీ కి మరియు ఈ ట్విట్టర్ కి స్వస్తి..

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి అంటే ఇక్కడ టీడీపీ, జనసేన, బీజేపీ అని చెప్పుకోవాలి. కానీ క్షేత్ర స్థాయిలో కూటమి అంటే టీడీపీ ప్రభుత్వం మాత్రమే అనే అర్థం ఉందని ముఖ్యంగా జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు జనసేన అధికార పార్టీనా, ప్రతిపక్షమా అనేది అర్థం కావడంలేదని అంటున్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించామని, ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి వచ్చాక కూడా జనసైనికుల తలరాత మారలేదని వారు ఆరోపిస్తున్నారు.అసలు జనసేన ఎదుగుదలను పవన్ కల్యాణ్ పట్టించుకుంటున్నారో లేదో అనే అనుమానం వస్తోందని తన లేఖలో ప్రస్తావించారు సాయిబాబా అనే జనసైనికుడు. ఇటీవల తిరువూరు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ ను వివరణ కోరుతూ జనసేన ఒక బహిరంగ నోటీసు ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో తనకు ప్రాణహాని ఉందని మీడియాతో చెప్పినందుకు వివరణ కోరింది. అలాంటి వ్యవహారం ఏదైనా ఉంటే ముందు పార్టీ దృష్టికి తీసుకురావాలి కానీ, మీడియాకెక్కడం మంచిది కాదని సూచించారు నేతలు. అదే సమయంలో 48 గంటల్లోగా ఎక్స్ ప్లెనేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆదేశాలను కూడా సాయిబాబా పరోక్షంగా తన లేఖలో ప్రస్తావించారు. అసలు జరిగిందేంటో తెలుసుకోవాలనే ఆలోచన ఉంటే.. సదరు తిరువూరు ఇన్ చార్జ్ ని పిలిపించి మాట్లాడేవారని, కానీ బహిరంగంగా నోటీసులివ్వడం ద్వారా ఆయన్ని చులకన చేశారని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా జనసేన కార్యకర్తల అరెస్ట్ లు ఆగలేదని, అయినా కూడా పార్టీ పట్టించుకోవడంలేదని అంటున్నారు సాయిబాబా. ప్రభుత్వం కేసులు పెట్టినా తమకు పెద్దగా బాధలేదని, అయితే పార్టీ ఆఫీస్ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అని అన్నారు. వైసీపీ వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా జనసేన పార్టీ అధికారికంగా ఖండించడం లేదని ఆయన వాపోయారు. అదే సమయంలో కొంతమంది టీడీపీ వాళ్లు కూడా వైసీపీ వారితో చేరి పవన్ కల్యాణ్ పై లేనిపోని ఫేక్ ప్రచారం చేస్తున్నారని అన్నారాయన. తాను జనసేనకు, ట్విట్టర్ కి కూడా గుడ్ బై చెప్పేస్తున్నాని అన్నారు సాయిబాబా.పార్టీని కార్యకర్తలు పట్టించుకున్నంతగా, పార్టీ కార్యకర్తల్ని పట్టించుకోవట్లేదని తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు సాయిబాబా. పార్టీ బాగుంటే సరిపోదని, పార్టీలోని కార్యకర్తలు కూడా బాగుండాలని ఆయన సూచించారు. ఇన్నాళ్లూ పార్టీకోసం సిన్సియర్ గా కష్టపడ్డామని, ఆత్మాభిమానం చంపుకొని ఉండాలంటే తమ వల్ల కావడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కసారయినా పవన్ కల్యాణ్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు. ఇకనైనా ఆ పని చేయాలని, వారిలోని అసంతృప్తి ఏంటో తెలుసుకోవాలని సూచించారు.సాయిబాబా అనే ట్విట్టర్ అకౌంట్ నుంచి పోస్ట్ అయిన ఈ లెటర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలామంది ఈ లెటర్ పై సానుకూలంగా స్పందిస్తున్నారు. జనసేనలో ప్రస్తుతం ఇదే పరిస్థితి ఉందని, అధిష్టానం కాస్త దృష్టిపెట్టాలని వారు సూచిస్తున్నారు.

# తమ్ముళ్ల వాయిస్ ఏదీ?

విజయవాడ : టీడీపీలో సీనియర్ నేతలు యాక్టివ్ గా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. అధికారంలో లేనప్పుడే నయం. అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు రాక కొందరు, మంత్రి పదవులు దక్కక మరికొందరు మూగవోయారు. అందరూ జూనియర్ నేతలు కావడంతో ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలకు సరిగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. కొందరు తమకేం పట్టిందని వ్యవహరిస్తుండగా, మరికొందరు ఏం మాట్లాడితే ఏం జరుగుతందోనన్న భయంతో జూనియర్ నేతలు గళం విప్పడం లేదు. దీంతో టీడీపీ నేతల నుంచి గట్టి కౌంటర్ ఇవ్వడం లేదన్న విమర్శలు ఆ పార్టీ క్యాడర్ నుంచే వినిపిస్తుండటం విశేషం. రాజకీయాల్లో అనుభవం చాలా ముఖ్యం. ఎవరికి ఏ రకమైన సమాధానం చెప్పాలన్నది డక్కీమొక్కీలు తిన్న నేతలకు మాత్రమే తెలుస్తుంది. కొత్తగా తొలిసారి ఎన్నికయిన వారిలో కొందరు మినహాయించి మిగిలిన వారిలో పార్టీ తరుపున కౌంటర్ ఇవ్వాలన్న స్పృహ కూడా లేదని టీడీపీ సోషల్ మీడియాలో సొంత క్యాడర్ నుంచి విమర్శలువినిపిస్తున్నాయి. ఉండటానికి ఇరవై మందికిపైగా మంత్రులున్నప్పటికీ ఘాటుగా రిప్లై ఇచ్చేవారు ఒకరిద్దరు మినహాయించి ఎవరూ మాట్లాడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు చిలకలూరిపేటమాజీ ఎమ్మెల్యే విడదల రజనీపై కేసు నమోదు చేసిన సంఘటనపై ఆమె అనేక ఆరోపణలు చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగమని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుపై కూడా విమర్శలు చేశారు కానీ టీడీపీ నుంచి ఒక్క మంత్రి కూడా దీనిపై స్పందించలేదు. రజనీ చేసిన తప్పులను ఎండగట్టే ప్రయత్నం చేయలేదు. చివరకు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు నేరుగా రంగంలోకి దిగి తాను కౌంటర్ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్తిపాటి పుల్లారావు స్పందించినప్పటికీ దానికి అంతగా ప్రాచుర్యం లభించలేదు. మంత్రులు ఇంత మంది ఉండి ఏం చేస్తున్నారన్న ప్రశ్నను తెలుగు తమ్ముళ్లు లేవనెత్తుతున్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో పాటు ఐపీఎస్ అధికారి చేసిన ఫిర్యాదు ఉన్నప్పటికీ ధీటుగా బదులివ్వలేని పరిస్థితి అమాత్యులకు ఎందుకు ఉందని నిలదీస్తున్నారు. ఇలాగే కొనసాగితే ప్రతిపక్ష విమర్శలను ప్రజలు నమ్మే అవకాశముందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి... దీంతో పాటు వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పై విపరీతమైన నెగిటివ్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చంద్రబాబు చెబుతున్నప్పటికీ ఆ విషయాన్ని ప్రజల్లో చేరవేయడంలో మంత్రులు ఎవరూ సక్సెస్ కాలేదంటున్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడిన విషయంపై వెంటనే చంద్రబాబు రియాక్ట్ అయ్యారు. ఆదుకుంటామని చెప్పారు.కానీ మంత్రులు ఎవరూ దీనిపై పెద్దగా స్పందించకపోవడం కూడా తమ్ముళ్ల ఆగ్రహానికి కారణమయింది. ప్రజల్లో వ్యతిరేకత ప్రబలే విధంగా, వైసీపీ అధినేత జగన్ కు హైప్ లభించేలా ప్రచారం జరుగుతున్నా దానిని పట్టించుకోకుండా అత్యధిక శాతం మంత్రులు మౌనంగా ఉండటాన్ని తప్పుపడుతున్నారు. ఒకరిద్దరు మంత్రులు మినహాయించి ఎవరూ యాక్టివ్ గా లేకపోవడం పార్టీలోనే విమర్శలకు తావిస్తుంది. చంద్రబాబు మరోసారి కేబినెట్ సమావేశంలో క్లాస్ పీకాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు తమ్ముళ్ళు

# పాస్టర్ ప్రవీణ్ హత్య.. ప్రమాదమా

రాజమండ్రి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. క్రైస్తవ మత ప్రచారకుడిగా, బోధకుడుగా ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా సుపరిచితుడు. అలాంటి వ్యక్తి సడన్ గా చనిపోయారనే వార్త క్రైస్తవ సమాజం నమ్మలేకపోతోంది. అదే సమయంలో ఆయనది అనుమానాస్పద మృతిగా తేలడం ఇక్కడ సంచలనంగా మారింది.ప్రవీణ్ పగడాల విజయవాడనుంచి రాజమండ్రి వెళ్లి, రాజమండ్రి నుంచి రాజానగరం వెళ్లేటప్పుడు బుల్లెట్ పై వెళ్తూ రోడ్డుపక్కన చనిపోయి పడి ఉన్నారు. స్థానికులు కొందరు ఆవైపుగా వెళ్తూ ఆయన మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన డెడ్ బాడీ చూసినవారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆయన్ని ఎవరో చంపి పడివేసి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి. ఆయన మృతదేహంపై గాయాలున్నాయని, పెదాలపై కూడా గాయాలున్నాయని, రాడ్డుతో కొట్టినట్టు గాయాలు కనపడుతున్నాయని అంటున్నారు. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించగా అక్కడ క్రైస్తవ సోదరులు ధర్నా చేపట్టారు.ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన అభిమానులు, క్రైస్తవులు రాజమండ్రిలో ధర్నా చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాదులు ఆయన్ని చంపి ఉంటారని వారు అంటున్నారు. గంటలతరబడి రోడ్డుపై ఆందోళన చేస్తున్నా.. తమని ఎవరూ పట్టించుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు. గతంలో ఆయన్ను చాలామంది బెదిరించేవారని, ఆయనపై దాడి చేస్తామని కూడా హెచ్చరించారని అంటున్నారు. ఇటీవల ప్రవీణ్ పగడాల కూడా తనపై దాడి జరిగే అవకాశం ఉందని అనుమానించారని, దానిపై ఆయనే ఒక వీడియో పోస్ట్ చేశారని చెబుతున్నారు. తనకు ప్రాణ భయం ఉందని ప్రవీణ్ పగడాల చెప్పినా కూడా పోలీసులు ఆయనకు రక్షణ కల్పించలేకపోయారని క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు – కొంత మూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినటు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ.. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల.. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్ పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని స్నేహితులు, అనుచరులు, కొంతమంది పాస్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఘటనాస్థలికి వరకూ మొత్తం సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై వస్తున్న అనుమానాలపైవిచారణ చేయాలని టీడీపీ నేత, మహాసేన రాజేష్ సైతం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ప్రవీణ్ పగడాల క్రైస్తవ మత బోధకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనుచరుల్ని సంపాదించుకున్నారు. కడప జిల్లాతో ఆయనకు అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో నివశిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోధనకోసం ఆయ అప్పుడప్పుడు వివిధ ప్రాంతాలకు వస్తుంటారు. ఈ క్రమంలో రాజమండ్రి వద్ద కార్యక్రమాలకు వచ్చిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు తెలుస్తోంది.ప్రవీణ్ పగడాల మృతిపై పలువురు క్రైస్తవ మత ప్రచారకులుగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఒకప్పిటి సినీ హీరో, ప్రస్తుతంమత ప్రచారకుడిగాఉన్న రాజాకూడా ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించారు.ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ప్రవీణ్ మృతి బాధాకరం అని అన్నారు. ఆయన లేని లోటు తీరదని,భౌతికంగా మాత్రమేఆయన క్రైస్తవ సమాజానికి దూరమయ్యారని చెప్పారుఆయనకుటుంబంకోసం ప్రార్థన చేయాలంటూ పిలుపునిచ్చారు.ప్రవీణ్ పగడాల మరణంపై పోలీసులు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఆయన డెడ్ బాడీని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్ కోసం తరలించారు. ఈ విషయంలో పోలీసుల నుంచి ప్రకటన విడుదలైతే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. అప్పటి వరకు ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా ధ్రువీకరించలేం. అదే సమయంలో అది హత్య అనేది కూడా నిరాకరించలేని పరిసితి.

# గుంటూరు...తర్వాత నెల్లూరు లీడర్స్


గుంటూరు : వైసీపీ నేతలపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంపై జరిగిన అక్రమాలను బయటకు తీస్తూ ముఖ్యనేతలపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. తొలుత రేషన్ బియ్యం కేసులో మచిలీపట్నానికి చెందిన పేర్ని నానితో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన న్యాయస్థానానికి వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. రేషన్ గోదాములో బియ్యం మాయమయిన ఘటనలో పేర్ని నాని కోటిన్నరకు పైగా ప్రభుత్వానికి చెల్లించడంతో పాటు ఆయన కూడా నిందితుడిగా ఉన్నారు. పేర్ని నాని మచిలీపట్నంలోని తన రైస్ మిల్లులో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదు చేసింది.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. సత్యవర్థన్ ను కిడ్నాప్ చేశారన్న కారణంగా ఆయనను అరెస్ట్ చేశారు. దాదాపు నెలరోజులకు పైగానే ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వరసగా కేసులు నమోదు అవుతుండటంతో వంశీ ఇప్పట్లో బెయిల్ పై బయటకు వస్తారన్న నమ్మకం కూడా లేదు. అంతకు ముందు బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను కూడా పలు కేసుల్లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయితే నందిగం సురేష్ మాత్రం కొద్ది రోజుల క్రితం జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చారు ఇక గత ప్రభుత్వ హయాంలో ఫిలిం ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్న పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసిన పోలీసులు పోసానిని గత నెల 21వ తేదీన అరెస్ట్ చేశారు. పోసానిపై పదిహేడు కేసులు నమోదయ్యాయి. కొన్నింటిలో ముందస్తు బెయిల్, మరికొన్నింటిలో షరతులతో కూడిన బెయిల్ తీసుకుని పోసాని రెండు రోజుల క్రితమే జైలు నుంచి బయటకు వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయనపై నమోదయిన కేసులు ఇప్పుడు కోర్టుల్లో నడుస్తున్నాయి. ఇక మాజీ మంత్రి విడదల రజనీపై కూడా తాజాగా ఏసీబీ కేసు నమోదయింది. ఆమె స్టోన్ క్రషర్ యజమాని నుంచి 2.26 కోట్ల రూపాయలు వసూలు చేశారంటూ ఫిర్యాదు అందడంతో రజనీతో పాటు మరికొందరిపై కేసు నమోదయింది. ఎప్పుడైనా విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్థన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. కోట్ల విలువైన క్వార్ట్జ్ దోపిడీ చేశారని ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో లీజు సమయం ముగిసినా క్వార్ట్జ్ తరలించారని ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదయింది. గనుల శాఖ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ4గా కాకాణి గోవర్థన్‌రెడ్డి 120బీ, 447, 427, 379, 220, 506, 129తో పాటు ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇక నెల్లూరు నుంచి చిత్తూరు వెళ్లడమే తరువాయి అంటున్నారు. అక్కడ ఇప్పటికే కీలక నేతలపై మద్యంతోపాటు పలు కేసులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద వరస కేసులతో వైసీపీ నేతల్లో దడ మొదలయిందనే చెప్పాలి. ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారన్న ఉత్కంఠ నెలకొంది.

# స్మార్ట్ మీటర్ స్కాం

ఏలూరు : కర్ణాటక ప్రభుత్వ విద్యుత్ శాఖలో భారీ కుంభకోణం చోటు చేసుకుందా? అంటే తాజాగా బీజేపీ ఆరోపణలను పరిగణలోకి తీసుకుంటే అవుననే అనిపిస్తోంది. అదటుంచి ఈ కుంభకోణం తీరును గమనిస్తే.. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నేతృత్వలోంని వైసీపీ ప్రభుత్వం ఎలాగైతే స్మార్ట్ మీటర్ల పేరిట భారీ స్కామ్ చేసిందని అప్పటి ప్రతి పక్షం టీడీపీ ఆరోపించిందో.. ఇప్పుడు కర్ణాటకలోనూ అలాగే జరుగుతోంది.కర్ణాటకలో స్మార్ట్ మీటర్ కొనుగోలులో ఏకంగా 7,500 కోట్ల స్కాం జరిగిందని ప్రతిపక్షం బీజేపీ ఆరోపించింది. సదరు టెండర్‌ను తయారీదారులకు కాకుండా సరఫరాదారులకు కేటాయించడం వల్ల స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా  పెంచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు, సాఫ్ట్‌వేర్ మద్దతునిచ్చే సంస్థ ఇప్పటికే బ్లాక్‌లిస్ట్ అయిన కంపెనీ అని విమర్శలు వచ్చాయి.ఇతర రాష్ట్రాలతో పోల్చితే కర్ణాటకలో స్మార్ట్ మీటర్ ధరలు భారీగా పెరిగాయి. ఏషియానేట్ న్యూస్‌కు లభించిన డాక్యుమెంట్ల ప్రకారం, సింగిల్ ఫేజ్ మీటర్ ధర 950 నుంచి 4,998కి పెరిగింది. మరో రకమైన సింగిల్ ఫేజ్ మీటర్ ధర ?2,400 నుంచి ?9,000కి పెరిగింది. త్రీఫేజ్ మీటర్ ధర అయితే ఏకంగా ?2,500 నుంచి ?28,000కి పెరిగింది. గతంలో ఏపీలోనూ ఇలాంటి ఆరోపణలే వచ్చాయి.ఆంధ్రప్రదేశ్ లో రూ.ఏడు వేలు మీటరును రూ.36 వేలు విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. గతంలో టీడీపీ నేత.. సోమిరెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇతర రాష్ట్రాలు ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ.4 వేలకు కొంటుంటే వైసీపీ ప్రభుత్వం రూ.36 వేల కు కొనుగోలు చేసింది ఈ స్మార్ట్ మీటర్ల కొనుగోలులో రూ.17 వేల కోట్ల అక్రమాలు జరిగాయి. ఈ భారాన్ని అప్పటి ప్రభుత్వం కరెంటు బిల్లుల్లో వేసి వసూలు చేయాలని నిర్ణయించింది. పొలాల్లో వ్యవసాయ బావులకు వాడుతున్న మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, మోటార్లకన్నా మీటర్ల ధర రెట్టింపు ఉందని అన్నారు. 'రాజస్థాన్‌లో స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి రూ.7900 కోట్ చేశారు.ఛండీగఢ్ ప్రభుత్వ కంపెనీ రూ.7100 కోట్ చేసింది.మన రాష్ట్రంలో మాత్రం స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి ఏకంగా రూ.36,975కు టెండర్ ఖరారు చేశారు. అని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్‌కు 900 సబ్సిడీ ఇస్తోంది. ఇతర రాష్ట్రాల్లో ఈ మొత్తాన్ని టెండర్ కంపెనీలకు మంజూరు చేసి, ప్రజలపై భారం తగ్గించగా, కర్ణాటక ప్రభుత్వం మాత్రం మొత్తం డబ్బును టెండర్ సంస్థలకు చెల్లించడంతోపాటు  వినియోగదారుల నుంచి కూడా అధిక వసూళ్లు చేపట్టింది. ఒక్కో మీటర్‌పై 9,260 అదనంగా ఖర్చు అవుతోందని ఏషియానేట్ ప్రత్యేక నివేదికవెల్లడించింది.బెస్కాం,మెస్కాం,హెస్కాం,జెస్కాం, సెస్కాం కలిసి మొత్తం 8 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం 7,408 కోట్ల అదనపువ్యయం అయింది.ఈ భారీ మొత్తాన్నిఎవరికి లాభంగా మళ్లించారు?ఏ కారణంతో స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా పెంచారు? టెండర్‌లో జరిగిన గోల్‌మాల్‌కు ఎవరు బాధ్యత వహించాలి? ఈ ప్రశ్నలు సంధిస్తూ హౌస్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని ప్రతి పక్షం బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# అనంతలో అద్భుతం

అనంతపురం : గ్రామాల్లో తరచుగా వింతలు జరుగుతుంటాయి. కలలోకి దేవతలు వచ్చారని, ఫలానా పని చేయాలని కొందరు చెప్తూ ఉంటారు. కొన్నిసార్లు వాళ్ళు చెప్పినట్లు చేస్తే ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తాయి. తాజాగా ఏపీలో ఇలాంటి ఘటనే జరిగింది. ఓ యువకుడి కలలోకి అమ్మవారు వచ్చి.. ఫలానా చోట తవ్వితే తన విగ్రహం బయటపడుతుందని చెప్పిందట. గ్రామస్తులంతా కలిసి అమ్మవారు చెప్పిన చోటుకు వెళ్లి గునపాలతో తవ్వారు. ఆశ్చర్యకరంగా అమ్మవారి విగ్రహం బయటపడింది. దీంతో గ్రామస్తులంతా ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేయడం మొదలు పెట్టారు. ఇంతకీ అసలు ఏం జరిగిందటే..అనంతపురానికి చెందిన అంజి అనే యువకుడు గత కొద్ది రోజులుగా అమ్మవారు ఒంటి మీదికి వచ్చిందంటూ పూనకంతో ఊగిపోతున్నాడు. అంతేకాదు, గంగమ్మ అమ్మవారు తన కలలోకి వచ్చిందని చెప్పాడు. గౌరవ గార్డెన్ వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వితే విగ్రహాలు బయటపడతాయని చెప్పిందంటూ శిగం ఊగాడు. రెండు అడుగుల లోతుతో ఆ విగ్రహాలు ఉన్నాయని అమ్మవారు తనకు చెప్పిందని చుట్టుపక్కల వారితో చెప్పాడు. అతడి మాటలు నమ్మిన స్థానికులు వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వకాలు చేపట్టాలి అనుకున్నారు.తాజాగా స్థానికుల అంతా కలిసి పూజలు చేసి అంజి చెప్పిన ప్రాంతంలో పూజలు చేసి, విగ్రహాల కోసం తవ్వకాలు మొదలుపెట్టారు. చెప్పినట్లుగానే రెండు అడుగులు తవ్వగానే గంగమ్మ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అందరూ కలిసి అమ్మవారి విగ్రహాన్ని నీటితో కడిగి, పసుపు, కుంకుమ రాశారు. పూలు, నిమ్మకాయలు పెట్టి పూజలు చేస్తున్నారు.ఈ విషయం అనంతపురం అంతా వ్యాపించడంతో అమ్మవారిని చూసేందుకు ప్రజలు తరలి వస్తున్నారు. అమ్మవారిని చూసి విగ్రహం మీద పసుపు, కుంకుమ వేసి పూజలు చేస్తున్నారు. అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నారు. విగ్రహాలు బయటప పడటంతో అంజి చెప్పిన మాటలు నిజమేనని అందరూ భావిస్తున్నారు. ఆయనకు గంగమ్మ అమ్మవారు ఒంటి మీదికి వస్తున్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన అనంతపురంలో హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు ఈ విషయం పోలీసులకు తెలియడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు స్థానికులు అంతా కలిసి అమ్మవారికి ఆలయం కట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు మొదలు పెడతామని చెప్తున్నారు. ఈ ఆలయంలో అంజినే పూజారిగా ఉంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన మూలంగానే అమ్మవారు బయటకు వచ్చారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్తున్నారు.



# జంపింగ్ ఎంట్రీ!

మొదటి పేజీ తరువాయి

పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, సంబంధిత అధికారులు, సిబ్బంది మాకేం సంబంధం లేదు లేనట్టుగా దానిని అలా గాలికి వదిలేయడం విడ్డూరంగా ఉందని జనం వాపోతున్నారు. కాశిబుగ్గ మున్సిపల్ సర్కిల్ ఆఫీసు ముందే పరిస్థితి ఇలా ఉంటే నగర పరిస్థితి ఎలా ఉంటుందో? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# వైరల్ అవుతున్న కోమటిరెడ్డి కామెంట్స్



హైదరాబాద్ : కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనను మించిన నేత లేరన్న భావనలో ఉన్నట్లుంది. మంత్రి వర్గ విస్తరణపై కోమటిరెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ లో కాక రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి వస్తుందని అనుకుంటున్నానని అనడం వరకూ ఓకే కానీ, సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని కోరడంలో ఆంతర్యమేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంటు నియోజవర్గంలో జరిగిన ఎన్నికలు జరిగితే తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించానని తలిపారు. అదే సమయంలో ప్రజల పక్షాన తాను నిలబడతానని అన్న కోమటిరెడ్డి తనకు హోం శాఖ అంటే ఇష్టమంటూ మనసులో మాటను బయటపెట్టారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ నాయకత్వంపై అలిగి బీజేపీలోకి వెళ్లిన కోమటిరెడ్డి తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసి ఎందుకు ఓటమి పాలయ్యారంటూ ప్రశ్నిస్తున్నారు. అంత కెపాసిటీ ఉంటే నాడు ఉప ఎన్నికల్లోనూ గెలిచేవారివిగా అంటూ కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. తనకు తాను తోపు అని ఊహించుకుంటే సరిపోదని, ప్రజలు ఆదరిస్తేనే ఎవరైనా ఎమ్మెల్యే అవుతారని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వంపై అలిగి బీజేపీ లోకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తర్వాత ఎందుకు మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చారని నిలదీస్తున్నారు. డబ్బు ఉంటేనే సరిపోతుందా? అని ఫైర్ అవుతున్నారు.. మీ సోదరుడు లాగా పార్టీని నమ్ముకుని ఉండకుండా ఎందుకు పార్టీని మార్చాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. కోమటిరెడ్డి కుటుంబానికి రెండు మంత్రిపదవులు ఇవ్వడవేంటని కూడా కాంగ్రెస్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. పార్టీలు తమ ప్రయోజనాల కోసం మారేవారికి మంత్రి పదవులు ఇవ్వకూడదని కొందరు ఇప్పటికే పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు పంపినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఆ పార్టీ నీడలోనే కష్టాలు పాలయిన నేతలకు మాత్రవే మంత్రి పదవి ఇస్తే బాగుంటుందని, అంతే తప్ప ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారంటూ మంత్రి పదవులు అప్పజెపితే ఫిరాయింపులకు అధినాయకత్వమే ప్రోత్సహించినట్లవుతుందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గడ్డం వివేక్ కు కూడా ఇదే విధానం వర్తిస్తుందని, కాంగ్రెస్ ను నమ్ముకున్న వారికే మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో డిమాండ్ ఊపందుకుంది. మంత్రి వర్గ విస్తరణ వేళ ఇది పార్టీ హైకమాండ్ కు తలనొప్పిగా మారింది.

# బీసీ ఉచ్చులో బీజేపీ

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది. దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# ఘట్‌కేసర్‌కు మారనున్న గులాబీ మీటింగ్



హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు. అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున 'విజయ గర్జన సభ' పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో..

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు.అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకో కపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్, అబ్దుల్ ఇమ్రాన్ మహమ్మద్ అఫ్రోజ్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొలివియాలోనూ... నిత్యానందుడి ఆరాచకాలు



హైదరాబాద్ : కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన స్వయం ప్రకటిత సన్యాసి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. నిత్యానంద ఇప్పుడు కైలాస సరిహద్దులను విస్తరించాలనుకుంటున్నాడని చెబుతున్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి.నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజనుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,455 గా ప్రతిపాదించారు.ఈ మేరకు బొలీవియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస" అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది. అంతర్జాతీయ కథనాల ప్రకారం, కైలాస ప్రతినిధులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి బొలీవియాలో చాలా నెలలుగా ఉన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి స్థానిక నాయకుల సహాయం తీసుకున్నారు. ఒప్పందం ఖరారైన తర్వాత, నిత్యానంద బృందం ప్రజల నుండి ఒప్పందంపై సంతకం చేయించుకుంది.అయితే, ఈ వార్త వెంటనే స్థానిక మీడియాకు లీక్ అయింది. మీడియాలో వార్తలు వచ్చిన తర్వాత, నిత్యానంద, అతని శిష్యులు స్థానిక జర్నలిస్టులను బెదిరించారని, అయతే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగినప్పుడు, నిత్యానంద ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేసిందని చెబుతున్నారు.2019 నుండి భారతదేశం నుండి పరారీలో ఉన్నాడు. అతనిపై అనేక తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దేశం విడిచి పారిపోయిన నిత్యానంద కైలాస అనే నకిలీ దేశాన్ని స్థాపించారు. దానికి సొంత కరెన్సీ, రాజ్యాంగం ఉందని చెప్పుకుంటున్నారు. 2010 సంవత్సరంలో, నిత్యానందకు సంబంధించిన ఒక అశ్లీల సీడీ బయటకు వచ్చింది. దాని కారణంగా అరెస్టు కూడా చేశారు పోలీసులు. 2012లో నిత్యానందపై అత్యాచారం కేసులు నమోదయ్యాయి. 2019లో, ఇద్దరు బాలికలను కిడ్నాప్ చేసి బందీగా ఉంచినందుకు నిత్యానందపై కేసు నమోదైంది. ఇక తర్వాత నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. నిత్యానంద దేశం విడిచి పారిపోవడం వల్ల అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు భారతీయ పోలీసులు.

# ఇఫ్తార్ విందులు కాదు-ముస్లిం మైనార్టీ హక్కులు కాపాడండి

### - వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఏపీ అసెంబ్లీలో తీర్మానించండి

### - షేక్ సైదా ఏపీసీసీ అధికార ప్రతినిధి

బద్వేలు : దేశంలో 20 శాతం పైగా ఉన్న ముస్లిం మైనార్టీ హక్కులను కాలరాస్తూ గత పది సంవత్సరాలుగా దేశంలో పాలన చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక చర్యలను ఖండించవలసిన సమయం ఆసన్నమైందని పవిత్ర రంజాన్ మాసంలో వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం కాకుండా తిరస్కరించ వలసి ఉన్నదని,అలాగే రాష్ట్ర శాసనసభలో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని నేడు విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర తన భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా అన్నారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ముస్లింలు పట్ల ప్రేమ చూపిస్తూ మరోపక్క బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం నల్ల చట్టాలకు జై కొట్టడం ఏ మాత్రం సమర్థనియం కాదని ఆయన నిశితంగా విమర్శించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆ రాష్ట్ర ముస్లిం సంఘాలు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు హాజరుకాకుండా బహిష్కరించాలని అలాగే దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రజాస్వామ్య వాదులు గత కొంత కాలంగా వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నా, బిజెపి మంకు పట్టుతో ముస్లిం మైనార్టీలపై విద్వేషం వెళ్లగకుతుందని నిశితంగా విమర్శించారు. కోట్లాది రూపాయలు విలువైన వక్ఫ్ ఆస్తులను అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదాని ఆయన తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ కమిటీలలో అన్య మతస్తులను ఏ విధంగా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. తిరుపతి, శ్రీశైలం, కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గాలలో అన్యమతస్తులను రాష్ట్ర ప్రభుత్వ నియమిస్తుందా? అని షేక్ సైదా ప్రశ్నించారు. ఇఫ్తార్ విందులను ముస్లిం మైనార్టీ సంఘాలు లౌకికవాదులు ప్రజాస్వామిక వాదులు బహిష్కరించాలని ఆయన కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండ గట్టు తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వెలుపల బయట పెద్ద ఎత్తున పోరాడుతుందని, అలాగే రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని సైదా అన్నారు. రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ షేక్ బాజీ మాట్లాడుతూ దేశంలో మోడీ, అమిత్ షా విధ్వంసకర ఆలోచన విధానంతో ముస్లింలను అణగదొక్కేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని ఆయన ఎద్దేవా చేశారు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని అలాగే రాష్ట్రంలో హజ్ కెళ్లే యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన విజయవాడ విమానాశ్రయంలో ఎంబార్కుషన్ సెంటర్ ను ఎత్తివేయడం సమంజసం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ కుర్షిదా , ఏపీ సి సి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఎండీహెచ్ఎస్ బేగ్, ఏఐసీసీ మాజీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్, విజయవాడ సిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించాలి

**వేద న్యూస్, వరంగల్:**



వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ సూపరింటెండెంట్, నార్కోటిక్స్ బ్యూరో సిహెచ్ రూపేష్ ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందితో పలు విషయాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ క్రమంలోనే నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీఎస్పీ కే.సైదులు,ఇన్స్పెక్టర్ బి.రవిందర్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

బద్వేలు : నేటికి కూటమి ప్రబుత్వం ఏర్పాటు అయ్యి 275 రోజులు. పూర్తి అయిన శుభ సందర్భంగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజాగలం నందు చెప్పిన మాట ప్రకారం ప్రబుత్వం ఏర్పాటు చేసిన వెంటనే లాండ్ టైటిల్ యాక్ష రద్దు -పై సంతకం చేసినారు నేడు అసెంబ్లీ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయుటక న్యాయ శాఖ మంత్రి వర్యులు ఫరూక్ గారు తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు చొరవతో శాసన సభ్యుల అంగీకారంతో మరీ ముఖ్యముగా రాయలసీమ కొనసీమ సభ్యుల అంగీకారంతో కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటుకు శాసనసభ ఆమోదంపట్ల బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం ప్రకటించారు . నాటి శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారము కర్నూలు నందు రాజదాని గాని హైకోర్టు గాని ఏర్పాటు చేయుటకు తీర్మానం అయినది కాని కర్నూలు నందు రాజ దాని ఏర్పాటు చేసినను అది మూనాళ్ళ ముచ్చటగా ఆంధ్ర ప్రదేశ్ విప్పటు చేసుకున్న మనం హైకోర్టును హైదరాబాదుకు తేరలలించటమైనది ఆనాటి నుంచి ఈ నాటి వరకు రాయల సీమలో హైకోర్టు ఏర్పాటు చేయుటకు న్యాయ్యవాదులు అనేక పోరాటాలు చేయడమైనది.

గత ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు రాజదానిగా. ఏర్పాటు చేస్తామని చెప్పి వారి రాజకీయ స్వలాబం చూసుకున్నారు హైకోర్టు ఒకే చోట ఉండడం ఉత్తమము అని ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులో ఉంచి త్వర తగతిన న్యాయం పొందుటకు నేడు కూటమి ప్రభుత్వం నారా చంద్ర బాబు నాయకత్వం తో మన రాయలసీమ వాసుల కలను నెరవేరుస్తూ ఈనాడు కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటు చేయట అభినందనీయ విషయం అని ప్రభుతం ఏర్పాటు అయినప్పట్టనండి రాష్ట అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నట్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.



## కళాకారులకు ఘనంగా సన్మానం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి హైదరాబాదులో అద్భుతంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను సన్మానించినారు. సీనియర్ కళాకారులు నల్ల గొండ జిల్లా మిర్యాలగూడ నుండి గ్యారాసాయిలు,నాటక సమాజాల సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శి పరిమి రామావతారం, జి.ఎల్ కుమార్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తడక మళ్ళ రామచంద్ర రావు,అధ్యక్షులు కార్యదర్శులు నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్ మరియు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి నాటక కళాకారు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేవాలయ హుండి లెక్కింపు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి మండల కేంద్రంలోని కాకతీయ కాలం నుండి ప్రసిద్ధిగాంచిన ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయం జాతర అట్టహాసంగా ముగిసింది. శుక్రవారం ఉదయం జాతర హుండి ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా దేవాలయం ఇంచార్జ్ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి మాట్లాడుతూ జాతర వివిధ రకాలుగా వచ్చిన ఆదాయాన్ని వివరించారు. జాతర హుండి ఆదాయం 1లక్ష 28 వేల రూపాయలు వచ్చిందని తెలిపారు. గత ఏడాది కంటే హుండి ఆదాయం తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు వాకిటి బిక్షం, ఎరుమాండ్ల జోజి, లోండ కలమ్మ, ముత్యాల యుగంధర్, మిర్యాలగూడ డివిజనల్ దేవాలయ పరిశీకులు ఏడుకొండలు, దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ, మణిశర్మ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడులు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 22920, ఆరు మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష..

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**




మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ ముందు శుక్రవారం పోలీసులు హాజరు పరచారు. అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి రూ.8000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.



## ఈద్గాలో పారిశుధ్య పనులు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి:**

రంజాన్ పండగ సందర్భంగా వెంకట్రావు పేట్ 12 వ వార్డ్ లోని ఈద్గా వద్ద పారిశుద్దా పనులు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ శుక్రవారం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వచ్చే సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తుగా ఈద్గా మైదానంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పండుగ రోజు వచ్చే భక్తులను ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

- **టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**వేద న్యూస్, నర్సంపేట :**



తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని అన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో ఫిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవిని

ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి లంబాడీలు రుణపడి ఉంటారు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**



ఎన్నో ఏండ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి. ధారాసింగ్ లు అన్నారు. లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుంటుందని నమ్మకం తమకు మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే గోర్ భోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేయదాన్ని యావత్ గిరిజన జాతి హర్షిస్తుందన్నారు. గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్య నాయక్, అజయ్ నాయక్, జి.హుస్సేన్ నాయక్, వి.వెంకన్న నాయక్, తావుర్య నాయక్, అమ్రు నాయక్, పాండు నాయక్, మహేందర్ నాయక్, బి. సైధా నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు ఉన్నారు.



## లలిత కళా సమితి 50 వసంతాలు పూర్తి

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం పాతబస్తీ చావిడి చౌరస్తా వద్ద లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది కళా జాతరను పాతబస్తీ ప్రజా ప్రతినిధుల సౌజన్యంతో యువజన సంఘాల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుడోలు,జానపదాలు, భరతనాట్యం,పేరిణి, నృత్యాలను చిన్నారులు అత్యంత కమనీయంగా ప్రదర్శించారు. లలిత కళా సమితి 50 సంవత్సరాల క్రితం మెట్ పల్లి పట్టణంలో పురుడోసుకుందని ఎంతోమంది కళాకారులను కవులను పండితులను సమాజానికి పరిచయం చేసిందని ప్రస్తుత గౌరవ అధ్యక్షులు సినీ రంగ స్థలనటుడు గోధూర్ మురళి అన్నారు. ప్రతి ఉగాది సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకుంటుందని మెట్ పల్లి నూతన లలిత కళ సమితి సభ్యులను సన్మానించడం జరిగింది మద్దినేని వెంకటేశ్వరరావు మొదలుకొని ఖాది మోహన్ రావు,ఖాది లక్ష్మణ్, దివంగత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు, నరేందర్ గౌడ్, డబ్బా ప్రతాపరెడ్డి, దివంగత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు, లలిత కళా సమితి తోడ్పాటుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. అలాగే చెట్ల పెల్లి నరేందర్ గౌడ్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు వరకు లలిత కళా సమితి గౌరవ అధ్యక్షులుగా కొనసాగారు.

# నాకు రక్షణ కల్పించండి

**వేద న్యూస్, నల్గొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన వంగాల భవాని అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు కలకలం రేపింది. వివరాల్లోనికి వెళితే బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం వంగాల భవాని భర్త, వంగాల వెంకటేష్ గత కొన్ని ఏండ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రెండు సంవత్సరాల క్రితం వెంకటయ్య వద్ద రూ.20 వేలు అప్పు తీసుకున్నాడు. పలు సమస్యల కారణంగా తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేకపోయాడు. దీంతో వెంకటయ్య, భవాని కుటుంబ పరువు తీయడమే కాకుండా తన కుమారుల చేత నడిరోడ్డుపై అత్యాచారం, ఆగయిత్యం చేయిస్తానని హెచ్చరిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంది. అంతేకాకుండా తనకి రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొంది.

# సుధా బ్యాంక్ శాఖ ప్రారంభం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



తిరుమలగిరి పట్టణంలో సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ తమ ఏడవ శాఖను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రారంభించారు. బ్యాంకు ప్రారంభంలో పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ , వ్యాపారవేత్త కందుకూరి జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ఆడితీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంకె పెల్లి నరసింహారెడ్డి .ప్రముఖ ట్రేడర్ సామ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు ప్రారంభ అనంతరం శాసనసభ్యులు సామెల్ మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణంలో సుధా బ్యాంక్ శాఖ ప్రారంభించడం ఎంతో సంతోషిదాయకంఅని చెప్పారు. బ్యాంకు పాలకవర్గం ప్రజలకు ఉత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆశించారు. బ్యాంకు తగు సెక్యూరిటీతో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రుణ వితరణ చేయాలని తద్వారా క్రమాభివృద్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్,మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, భోనగిరి భాస్కర్,అనంతుల ప్రభాకర్, ఎపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేని చంద్రశేఖర్, మీలా సందీప్, సుజాత,బోర్డ్ నిర్వహణ సభ్యులు చైర్మన్ స్వామి వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావు, వెంపటి రమణ, గాలి శ్రీనివాస్ పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# సూపర్ పోలీస్!

మొదటి పేజీ తరువాయి

మాట్లాడి విచారణ చేపడతామని చెప్పారు. రెండుసార్లు బాధితుడు స్టేషన్‌కి వెళితే అతడిని పిలిపిస్తామని చెప్పి పంపించేవారని బాధితుడు ఆరోపించారు. బాధితుడు కృష్ణ ఇక పోలీసు లతో న్యాయం జరగదని తన జాగ్రత్తలో తాను ఉంటున్నాడు. ఈ క్రమంలో మార్చి 19న సాయంత్రం 5:38 గంటలకు "Your petition WRLU/MC_WGLU/040225/00147 has been assigned to an Enquiry Officer successfully TS POLICE" అంటూ మెసేజ్ వచ్చింది. ఎంక్వయిరీ చేస్తారేమో? అని వేచి చూస్తున్న బాధితుడికి మార్చి 26 మధ్యాహ్నం "The enquiry report of WRLU/MC_WGLU/040225/00147 has been submitted successfully by EO BATHULA VEERAIAH TS POLICE" అంటూ మరో మెసేజ్ వచ్చింది. అమ్మ య్య ఆఫీసర్‌ను నియమించారు. ఆయన విచారణ చేస్తారేమో అనుకునే లోపే మరో రెండు గంటల వ్యవధిలోనే "Dear krishna lingabatthini,Your Complaint-crime Petition has been disposed under Closed Complaint, TS POLICE" అంటూ మరో మెసేజ్ వచ్చింది. దీంతో బాధితుడు కృష్ణ కంగుతిన్నాడు. అసలు పోలీసు వ్యవస్థ ఏం పని చేస్తుంది? ఎలా పని చేస్తుందనే దానికి నిదర్శనంగా ఈ ఘటనను ఉదాహరణగా తీసుకోవచ్చని బాధితుడు కృష్ణ వెల్లడించారు. కాగా ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు లోతైన విచారణ చేసి ఇలాంటి విచారణ లేని ఎన్ని కేసులు క్లోజ్ చేశారో తవ్వి తీయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదును 'సూపర్ పోలీస్' మాదిరిగా జెట్ స్పీడ్‌లో జస్ట్ టూ అవర్స్(2 గంటలలోనే) ఎంక్వయిరీ రిపోర్టు ఎలా సబ్మిట్ చేస్తారని, అసలు బాధితుడి ఫిర్యాదు పరిశీలన వివరంగా చేశారా? లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సామాన్యులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పని చేయాలని కోరుతున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, W arangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, W arangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073